www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
20 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:270

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## సౌత్ ఉద్యమం తప్పదు

- దక్షిణాది ప్రాధాన్యం తగ్గించేందుకు కేంద్రం కుట్ర
- మా ఆందోళన కూడా వినాలి
- నియోజకవర్గాల పునర్విభజనతో సౌత్ నష్టం
- ఐటీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి, హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వంపై మరోసారి మంత్రి కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. దక్షిణాదిపై కేంద్రం వివక్ష చూపిస్తున్నదని ఫైర్ అయ్యారు. పునర్విభజన (డీలిమిటేషన్)పై దక్షిణాది రాష్ట్రాల ఆందోళనను కేంద్రం వినాలని మంత్రి కేటీఆర్ కోరారు. దక్షిణాదిలో సీట్లు తగ్గితే బలమైన ప్రజా ఉద్యమం వస్తుందన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలంతా భారతీయులుగా, ఉత్తమ పనితీరు కనబరిచే రాష్ట్రాల వాసులుగా గర్వపడుతున్నారని అన్నారు. పార్లమెంట్ దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదికనీ, దక్షిణాది వాణిని అణచివేయాలని చూస్తే మౌనం వహించేది లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. జనాభా ప్రాతిపదికన..దేశంలో, రాష్ట్రాల్లో చట్టసభల నియోజకవర్గాల సంఖ్య, పరిధులను నిర్ణయించే ప్రక్రియే డీలిమిటేషన్. సులభంగా చెప్పాలంటే ఆయా రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో, అసెంబ్లీల్లో సీట్లుండేలా చూసే ప్రక్రియ. అంటే మారుతుండే జనాభాను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేసుకునేలా మన రాజ్యాంగం ఇచ్చిన వెసులుబాటు ఇది.



# మళ్లీ గవర్నర్ వర్సెస్ కేసీఆర్

## కేసీఆర్ ప్రభుత్వానికి ఊహించని షాకిచ్చిన గవర్నర్

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల తిరస్కరణతో రాజుకున్న వేడి

### అధికార పార్టీ తప్పులను ఎత్తిచూపుతోన్నగవర్నర్

### కేసీఆర్ కు సవాల్ విసురుతోన్న తమిళిసై

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కేసీఆర్ ప్రభుత్వానికి ఊహించని షాకిచ్చారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ఆమె తిరస్కరించారు. దీంతో మళ్లీ రాష్ట్రంలో గవర్నర్ వర్సెస్ బీఆర్ఎస్ రాజకీయాలు ఆసక్తిని కలిగిస్తున్నాయి. పదవిని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ విరుద్ధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ అంటుంటే.. రాజ్యాంగాన్ని కాదని రాజకీయ నాయకులను గవర్నర్ కోటా కింద ఎలా ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తారని గవర్నర్ ప్రశ్నిస్తుంది. తమిళిసై గవర్నర్ గా తన పరిధిలో పనిచేస్తూనే సమయం వచ్చినప్పుడల్లా అధికార పార్టీ తప్పులను ఎత్తిచూపుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కోటాలో అభ్యర్థులను పాస్ చేయకుండా అడ్డుకుంది. రాజ్యాంగం ప్రకారం.. ప్రభుత్వం నడుచుకోలేదని స్పష్టం చేసింది. అర్హులైన వారిని ఎంపిక చేస్తే.. ఒకే చేస్తానంటూ స్పష్టం చేసింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపి పంపినా డోన్ట్ కేర్, తనకు రాజ్యాంగమే ముఖ్యం అనే రీతిలో గవర్నర్ తమిళిసై సై అంటూ కేసీఆర్ కు సవాల్ విసురుతోంది.

**విరుచుకుపడుతున్న బీఆర్ఎస్ నేతలు**

బీసీకులానికి చెందిన దాసోజు శ్రవణ్, షెడ్యుల్ తెగకు (ఎస్టీ) చెందిన కుర్రా సత్యనారాయణలను రిజెక్ట్ చేయడం యావత్ తెలంగాణ ఎంబీసీ కులాలను, ఎస్టీ సమాజాన్ని అగౌర పర్చినట్లేనని అధికార పార్టీ నేతలు అంటున్నారు. రాజకీయ నేపథ్యం ఉందని తెలంగాణ ఉద్యమకారులను అవమాన పరిచిన గవర్నర్.. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉంటూ డైరెక్ట్‌గా తెలంగాణ గవర్నర్ గా నియమించబడలేదా..? ఆమెకు నైతిక విలువలు ఉంటే పదవికి వెంటనే రాజీనామా చేయాలని మంత్రులు డిమాండ్ చేశారు. రాజకీయ నేత అయిన తమిళిసై గవర్నర్ కాలేదా అని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి కుట్రతోనే కేబినెట్ ఆమోదించిన పేర్లను గవర్నర్ తిరస్కరించారని మరో వాదనను తెరపైకి తెచ్చారు.

**సామాజిక సేవలో ఎందరో ఉండగా.. వాళ్లే ఎందుకు**

మరోవైపు రాష్ట్రంలో అర్హులైన నిజమైన సామాజిక సేవలో ఉన్న ఎందరో ఉండగా.. రాజకీయ నేపథ్యం

..మిగతా 2 లో



## గవర్నర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

- నామినేటెడ్ కోటాలో కవులు, కళాకారులకు ఇవ్వాలి
- క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులను సభకు పంపించే ప్రయత్నం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై తమిళిసై నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ అభ్యర్థిత్వాలను ప్రభుత్వం గవర్నర్ కోటా కింద సిఫార్సు చేసింది. అయితే వారు ఎలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టలేదని, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారని అందుకే

..మిగతా 2 లో



## గవర్నర్‌గా కొనసాగే అర్హత లేదు

- తమిళిసై వెంటనే ఆమె రాజీనామా చేయాలి
- రాజ్‌భవన్ అడ్డాగా రాజకీయాలు
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

..మిగతా 2 లో

# బీఆర్ఎస్‌కు మరో దెబ్బ

## రాజీనామా చేయనున్న మరో ఎమ్మెల్యే...

## ఎన్నికల వేళ వరస షాక్ లు



**టికెట్ ఇవ్వకపోవడంపై అసహనం**

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు తాను ఎమ్మెల్యేగా ఏ తప్పు చేయలేదని, పార్టీకి నష్టం చేయలేదని ఆయన అభిప్రాయపడుతున్నారు. కొంతమంది చెప్పుడు మాటలు విని తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. అయినా బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడం వల్ల పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పార్టీ నేతలతో బాపూరావు సమాలోచనలు, చర్చలు జరిపారు. మరో నాలుగు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తానని చెప్పుకొచ్చారు.



**విశాలభారతి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగలనున్నది. త్వరలో మరో ఎమ్మెల్యే ఆ పార్టీని వీడనున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఎన్నికలు ఉన్నందున రాజకీయ నేతల జంపింగ్‌లు ఎక్కువ అవుతున్నాయి. అసంతృప్తులు పక్కా పార్టీల్లోకి వెళ్తున్నారు. మొన్నటికి మొన్న మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయగా, ఇప్పుడు మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే బీఆర్ఎస్‌ను వదిలేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం తనకు కాదని నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్ కు టికెట్ ఖరారు చేయడంతో.. అప్పుడు ముందుగానే పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే అప్పుడు ఆయనే స్వయంగా తాను పార్టీ మారడం లేదని వెల్లడించారు. కొద్ది రోజులు పార్టీ అభ్యర్థితో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు మళ్ళీ పార్టీ మారుతున్నట్లు వార్తలు విపరీతంగా వస్తున్నాయి. ఆయన అనుచరుల ఒత్తిడి కారణంగా ఆయన పార్టీకి రాజీనామా చేసి వేరే పార్టీలో చేరడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఏ పార్టీలో చేరతారనే విషయంపై రెండు రోజుల్లో ప్రెస్ మీట్ పెట్టి వెల్లడించే అవకాశం ఉంది. ఆయన హస్తం గూటిలో చేరుతున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

**దక్కని కేటీఆర్ అపాంట్‌మెంట్**

మరోవైపు, మూడు రోజుల క్రితం మంత్రి కేటీఆర్ అపాయింట్‌మెంట్ కావాలని కోరారు రాథోడ్ బాపురావు. దీనికి కేటీఆర్ నుంచి స్పందన రాకపోవడం వల్ల ఇక బీఆర్ఎస్ పార్టీని వదిలేయాలనే నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. బోథ్ నుంచి అనిల్ జాదవ్‌కు టికెట్ కేటాయించడం వల్ల రాథోడ్ బాపురావు అసంతృప్తితో ఉన్నారు.



## ప్రతి నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు

- రవీంద్ర భారతిలో వైద్య, ఆరోగ్యశాఖ పదేళ్ల ప్రగతి నివేదిక ఆవిష్కరణ
- త్వరలో వైద్య ఆరోగ్యశాఖలో 7,291 పోస్టులను భర్తీ
- వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,విశాలభారతి: గడిచిన తొమ్మిదేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్.. ఒక్క ఆరోగ్యశాఖలోనే 22 వేల 600 ఉద్యోగాలు కల్పించారని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ పదేళ్ల ప్రగతి నివేదికను మంత్రి హరీశ్‌రావు.. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంఈ రమేశ్ రెడ్డి, డీహెచ్ శ్రీనివాసరావు, టీఎస్ ఎంఐడీసీ ఛైర్మన్ ఎర్రొళ్ల శ్రీనివాస్ సహా పలువురు పాల్గొన్నారు. వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా కొత్తగా విధుల్లోకి తీసుకున్న 310 ఫార్మసిస్టకు

..మిగతా 2 లో

## విలీనంపై 30 లోగా నిర్ణయం

- కార్యకర్తలందరికీ న్యాయం చేస్తాం
- ఎవరూ ఆందోళన చెందొద్దు
- వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల



**విశాలభారతి, హైదరాబాద్:**

వైఎస్సార్టీపీ విలీనంపై ఇటీవల రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు నేతుల షర్మిల తీరుపట్ల ఆగ్రహంగా ఉన్నారని కూడా తెలుస్తోంది. అయితే తాజాగా షర్మిల విలీనం విషయంలో


..మిగతా 2 లో



## గ్రూప్-1 రాసిన ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల భృతి ఇవ్వాలి

- ఇన్నాళ్లూ పడిన కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైంది
- ప్రతి పరీక్షలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- ఎంపీ బండి సంజయ్

..మిగతా 2 లో



## దండుపాళ్యం పాలనకు ఆరు నెలలే టైమ్

- ఆ తర్వాత పవర్ లోకి వచ్చేది తెలుగుదేశం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్

..మిగతా 2 లో

# మళ్లీ గవర్నర్ వర్సెస్ కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

ఉన్న వారిని సేవా కోటాలో ఎమ్మెల్సీలుగా ఎలా నియమిస్తారని గవర్నర్ ప్రశ్నిస్తున్నారు. క్యాబినెట్ ఎవరినైనా ఎంపిక చేసి ఆమోదించమంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. రాజకీయాల్లో యాక్టివ్ గా ఉన్న దాసోజు శ్రవణ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణ అభ్యర్థిత్వాలను ఆ కారణంతోనే తిరస్కరించినట్లు నిర్మోహమాటంగా తెగేసి చెప్పారు. ఈ ఇద్దరు అభ్యర్థులు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయటానికి అర్హతలు అడ్డొస్తున్నాయని గవర్నర్ తమిళిసై వివరణ ఇచ్చారు. ఆర్టికల్ 171(5) ప్రకారం దాసోజు శ్రవణ్, కుర్రా సత్యానారాయణ ఎంపిక జరగలేదని తెలిపారు. వీళ్లిద్దరూ ఎక్కడా సామాజిక సేవా కార్యక్రమాలు, సేవా విభాగాల్లో పాల్గొన్నట్లు కనిపించలేదని పేర్కొన్నారు. రాజకీయ నాయకులను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేయొద్దని ప్రభుత్వానికి ప్రత్యుత్తరం పంపారు.

ఇటీవల సచివాలయంలోని ప్రార్థన మందిరాల ప్రారంభోత్సవానికి గవర్నర్ ని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఆమె రావడం సెక్రెటేరియట్ కలియతిప్పి చూపడం, ఇవన్నీ చూసిన వారికి ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిందని వివాదాలు సమసిపోయాయని అనుకున్నారు. కానీ గవర్నర్ కోటా అభ్యర్థులను తిరస్కంచడంతో మళ్లీ గవర్నర్ వర్సెస్ కేసీఆర్ రాజకీయాలు సర్వత్రా ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తీరుగుతుందో చూడాలి.

# గవర్నర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

మొదటిపేజీ తరువాయి

తిరస్కరించానని గవర్నర్ చెప్పారు. సామాజిక సేవ చేసే వారిని ప్రతిపాదిస్తే ఆమోదిస్తానని స్పష్టం చేశారు. ఈ అంశంపై కిషన్ రెడ్డి స్పందించారు. నామినేటెడ్ కోటాలో కవులు, కళాకారులు, సేవ చేసే వారికి.. గవర్నర్, రాష్ట్రపతి కోటాలో అవకాశం కల్పిస్తారని తెలిపారు. కానీ కేసీఆర్ క్రిమినల్ కేసులున్న వ్యక్తులను నియమించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

కేసీఆర్ కుటుంబానికి పని చేసే వారికి ఎమ్మెల్సీ అడుగుతున్నారని.. పార్టీలు ఫిరాయించిన వారు, కేసీఆర్ కుటుంబానికి సేవ చేసే వారిని గవర్నర్ రిజెక్ట్ చేయడం మంచి నిర్ణయమని స్పష్టం చేశారు. కేసీఆర్ ఏం చెబితే అది వింటే మంచివాళ్లు, లేకుంటే చెడ్డవాళ్లా? అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్‌కు ప్రధాని మోదీ ఎంపీగా అవకాశం కల్పించారని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. ఆయనతో పాటు పీటీ ఉషను రాజ్యసభకు నామినేట్ చేశారని తెలిపారు. బీజేపీకి సంబంధం లేని వ్యక్తిని మోదీ నామినేట్ చేశారన్న ఆయన.. తమిళి సై గవర్నర్‌గా వ్యవహరించారు కాబట్టే.. ఎమ్మెల్సీలను రిజెక్ట్ చేశారన్నారు.

# తమిళిసైకి గవర్నర్‌గా కొనసాగే అర్హత లేదు

**హైదరాబాద్,విశాలభారతి:** నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీలకు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించడాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ నేపథ్యం ఉందని ఇద్దరు పేర్లను తిరస్కరించడం అత్యంత దుర్మార్గం అన్న ఆయన.. ఎస్టీ, ఎంబీసీ సామాజిక వర్గాలను అగౌరవపరచినట్లేనని వ్యాఖ్యానించారు. గవర్నర్ తమిళిసై.. రాజ్‌భవన్‌ను రాజకీయ అడ్డాగా మార్చుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ నేపథ్యం ఉందని తెలంగాణ ఉద్యమకారులను అవమానపరిచిన తమిళిసై.. తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా ఉంటూ నేరుగా గవర్నర్‌గా నియామకం కాలేదా అని ప్రశ్నించారు.సర్కారియా కమిషన్ సిఫారసు ప్రకారం రాజకీయాలకు సంబంధం లేని వారిని గవర్నర్లుగా నియమించాలని గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీ పలుమార్లు వ్యాఖ్యానించారని ప్రశాంత్‌రెడ్డి గుర్తు చేశారు. వాటిని తుంగలో తొక్కి ఒక రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిని గవర్నర్‌గా నియమించారని ఆక్షేపించారు. మంత్రిమండలి సిఫారసు చేసిన పేర్లను తిరస్కరించడం ఏ మేరకు సబబని మంత్రి ప్రశ్నించారు. గవర్నర్ వైఖరిని తీవ్రంగా ఖండించిన ప్రశాంత్ రెడ్డి.. తమిళిసైకి గవర్నర్‌గా కొనసాగే నైతిక అర్హత లేదని వ్యాఖ్యానించారు. నైతిక విలువలు ఉంటే.. వెంటనే పదవికి రాజీనామా చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చర్య సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టు లాంటిదని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆమె రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా రాష్ట ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నారని.. గతంలో ఏ గవర్నర్ ఇలా చేయలేదని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సరికాదని మంత్రి స్పష్టం చేశారు.

# ప్రతి నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు

**హైదరాబాద్,విశాలభారతి:** మంత్రి నియామక పత్రాలు అందించారు. అనంతరం ప్రగతి నివేదిక విడుదల చేసిన మంత్రి.. త్వరలో వైద్య ఆరోగ్యశాఖలో 7,291 పోస్టులను భర్తీ చేయనున్నట్టు ప్రకటించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వైద్య ఆరోగ్య రంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. నీతి అయోగ్ సూచికలో 11వ స్థానం నుంచి తెలంగాణ 3వ స్థానానికి చేరటం గర్వ కారణమని పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 30 శాతమేనన్న మంత్రి.. ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 76 శాతానికి పెరిగిందన్నారు. అవయవమార్పిడి శస్త్రచికిత్సల్లో తెలంగాణ ముందుందని తెలిపారు.'ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 30 శాతమే.. ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 76 శాతానికి పెరిగింది. అవయవ మార్పిడి శస్త్రచికిత్సల్లో తెలంగాణ ముందుంది. నిమ్స్‌లో 6 నెలల్లో 100 అవయవమార్పిడి శస్త్రచికిత్సలు. రూ.30 లక్షలు ఖర్చయ్యే చికిత్సలు ఉచితంగా చేశారు. పీజీ వైద్య సీట్లలో దేశంలో రెండో స్థానానికి చేరాం. వైద్యంలో నీతి ఆయోగ్ ర్యాంకుల్లో మూడో స్థానానికి చేరాం. మందులు లేవు, ప్రైవేటులో కొనుక్కోండి అని చెప్పే పరిస్థితి లేదు. ఆరోగ్యశాఖకు రూ.12,364 కోట్లు కేటాయించారు. నిమ్స్‌ను 4 వేల పడకలకు పెంచుకున్నాం.' అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల సంఖ్య 56కు చేరిందని మంత్రి హరీశ్రావు అన్నారు. 2014కు ముందు 3 డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉండేవని.. ఇప్పుడు 82 డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. త్వరలో ప్రతి నియోజకవర్గానికి ఒక డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూలు 5 మాత్రమే ఉండేవి.. ఇవాళ ఐసీయూల సంఖ్య 80కి చేరిందన్నారు.

పేదల పట్ల సీఎం కేసీఆర్కు ఉన్న ప్రేమకు ఇదే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో మాతా, శిశుమరణాలు గణనీయంగా తగ్గాయన్న ఆయన.. 108 అంబులెన్స్‌ల సంఖ్య 450కి పెంచామన్నారు. బడ్జెట్ పెంచుకోవటం సహా ఆసుపత్రుల్లో బెడ్లు, ఆక్సిజన్ సరఫరా, డయాలసిస్ కేంద్రాల వంటి అన్ని రకాల సౌకర్యాలను పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవ చేస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో 300 అమ్మఒడి వాహనాలు ఉన్నాయని వివరించారు.

# విలీనంపై 30 లోగా నిర్ణయం



మొదటిపేజీ తరువాయి

క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 30 వరకు విలీనంపై నిర్ణయం తీసుకుంటానన్నారు. పార్టీ విలీనంపై సెప్టెంబరు 30 లోపు నిర్ణయం తీసుకుంటామని వైతెపా అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. విలీనం చేయకపోతే సొంతంగా బరిలోకి దిగుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు వైతెపా సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని కార్యాలయంలో షర్మిల అధ్యక్షతన పార్టీ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మొత్తం 33 జిల్లాల నుంచి పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ విలీనం, ఎన్నికల వ్యూహంపై ప్రధానంగా చర్చించారు. అక్టోబరు రెండోవారం నుంచి ప్రజల మధ్య ఉండేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు షర్మిల వెల్లడించారు. పార్టీ కార్యవర్గం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.

# త్వరలో 40 వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ

**- పురపాలక శాఖ మంత్రి కేటీఆర్**
**- హైదరాబాద్ పలు వంతెనలకు శంకుస్థాపన**

**హైదరాబాద్,విశాలభారతి:** హైదరాబాద్ లో పలు వంతెనలకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తున్నారు. తొలుత ఫతుల్లగూడపీర్జాదిగూడ వంతెనకు ఆయన శంకుస్థాపన చేశారు. మూసీ నది.. హైదరాబాద్కు గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చిన నదిగా ఉండేదని కేటీఆర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో మురికి కూపంగా మారిపోయిందని చెప్పారు. మూసీ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా.. ఈరోజు కీలకమైన మొదటి అడుగు పడుతుందని కేటీఆర్ వివరించారు.



ఇందులో భాగంగానే ఎస్టీపీల నిర్మాణం చేపడుతున్నామని కేటీఆర్ తెలిపారు. అక్కడి నుంచి నేరుగా ఉప్పల్ శిల్పారామం వద్ద చేరుకున్న ఆయన.. 5 మూసీ వంతెనలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలోనే రూ. 152 కోట్ల అంచనావ్యయంతో మూసారాంబాగ్‌అంబర్‌పేట మూసీ వంతెనకు శంకుస్థాపన చేసిన మంత్రి.. అనంతరం మీడియాతో మాట్లాడారు. మూసీ, ఈసీ నదులపై రూ. 545 కోట్లతో 14 బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసుకుంటున్నామని కేటీఆర్ తెలిపారు. మూసారాంబాగ్లో 2020లో వరదలు వచ్చినప్పుడు ఇక్కడ చాలా ఇబ్బందులు వచ్చాయని గుర్తు చేశారు. కరోనా కారణంగా కొన్ని పనులను చేయలేకపోయామని అన్నారు. 100 శాతం మురుగు నీటిని శుద్ధి చేయాలని ఎస్టీపీలను నిర్మిస్తున్నామని చెప్పారు. దుర్గం చెరువుపై నిర్మించిన వంతెన కంటే.. అందమైన వంతెనలను నిర్మిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

గోదావరి జలాలతో గండిపేట చెరువును నింపుతామని కేటీఆర్ పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధిని సాధించామని చెప్పారు. ఇప్పటికే 30,000 డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేసుకున్నామని అన్నారు. త్వరలోనే మరో 40,000ల ఇళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, తదితరులు పాల్గొన్నారు.

ఇందులో భాగంగానే కేటీఆర్ దుర్గంచెరువు వద్ద ఎస్టీపీని, మ్యూజికల్ ఫౌంటెన్‌ను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం హుస్సేన్ సాగర్లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటేన్ నగరవాసులకు కనువిందు చేస్తుండగా.. మాదాపూర్ దుర్గం చెరువులో కూడా అధికారులు మరో ఫౌంటేన్ను ఏర్పాటు చేశారు. 40 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పుతో ఏర్పాటు చేసిన ఈ ఫౌంటేన్ను కేటీఆర్ ప్రారంభించనున్నారు. కేబుల్ వంతెనకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేశారు. ఈ ఫౌంటేన్ ప్రారంభమైతే దుర్గం చెరువు వద్ద పర్యాటకులకు కనువిందు కానుంది. "మూసీ, ఈసీ నదులపై రూ.545 కోట్లతో 14 బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసుకుంటున్నాం. మూసారాంబాగ్లో 2020లో వరదలు వచ్చినప్పుడు ఇక్కడ చాలా ఇబ్బందులు వచ్చాయి. కరోనా కారణంగా కొన్ని పనులను చేయలేకపోయాం. 100 శాతం మురుగు నీటిని శుద్ధి చేయాలని ఎస్టీపీలను నిర్మిస్తున్నాం." అని కేటీఆర్ అన్నారు.

# రైతులను ఆదుకోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

- **ఆప్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంపల్ల పురుషోత్తం రెడ్డి**

**హైదరాబాద్,విశాలభారతి:** హైదరాబాద్ : రైతు పేరు చెప్పి రాజ్యాలు ఏలుతున్నారు తప్ప, రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్టుగా తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంపల్ల పురుషోత్తం రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగిన సామాన్యుడు సమరభేరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతులకు న్యాయం చేసిన ఏకైక రాజకీయ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పంట నష్టపోతే నష్టపరిహారం కింద హెక్టార్ కి 50 వేలు ఇచ్చిందాని,పంజాబ్ రాష్ట్రంలో అప్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతు సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి వస్తే రైతు సమస్యలే ముఖ్యంగా పరిష్కరించబడతాయని,ఇక్కడ ధరణి వల్ల, పాలకుల వల్ల ఎన్నో భూ సమస్యలు సృష్టించి రైతులను ఇబ్బంది పెట్టడమే కాక వారు కష్టపడి పండించిన పంటకి ఎన్నడూ కూడా మద్దతు ధర ప్రకటించలేదన్నారు. మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేయలేదని,ఉపాధి హామీ పనిని రైతులకు అనుసంధానం చేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆమ్ ఆద్మీ పార్టీ ఉపాధి హామీ పని రైతులకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల్ని సమగ్ర భూ సర్వే చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాలని డిమాండ్ చేయడమే కాక తమ పార్టీ అధికారంలోనికి వస్తే పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని త్వరగా పూర్తి చేస్తామన్నారు. పంటలు వేసే ముందే మద్దతు ధర ప్రకటిస్తామని, ఇప్పుడున్న ప్రభుత్వాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై నిరంతరంపోరాడుతూ, రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేదాకా కృషి చేస్తామన్నారు. రైతు లేని రాజ్యం లేదని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపల్ల పురుషోత్తం రెడ్డి డిమాండ్ తెలిపారు. రైతు కమిషన్ రాష్ట్రలో ఏర్పాటు చేయాలని రైతులకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. రైతు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని రైతులకు 10 లక్షల మినిమం లోను సౌకర్యం కల్పించాలని



డిమాండ్ చేశారు. రైతులకి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాధాన్యత ఎక్కువ ఇస్తుందని, రానున్న రోజులలో నామినేటెడ్ పోస్టులలో రైతులకు అవకాశం ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 రాసిన ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల భృతి ఇవ్వాలి

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ సర్కార్‌పై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలు నాశనమైపోతున్నాయని అన్నారు. కనీసం పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించే సత్తా లేని సర్కార్ కేసీఆర్‌ది అని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో సాధించుకున్న తెలంగాణలో నియామకాలు జరగడం లేదని ఆరోపించారు. అసలు కేసీఆర్ సర్కార్ రాష్ట్ర యువత గురించి.. వాళ్ల భవిష్యత్ గురించి పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు.

కరీంనగర్‌లో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కమల నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో బండి మాట్లాడారు. గ్రూప్1 పరీక్ష రద్దు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తీ, కేసీఆర్ సర్కార్ విధానాలపై బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్ 1 పరీక్ష రద్దుకు ముఖ్య కారణం ముఖ్యమంత్రి కేసీఆరేనని.. అందుకే దానికి బాధ్యత వహిస్తూ నిరుద్యోగులకు లక్ష రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. "తెలంగాణ సాధించుకున్న తర్వాతైనా తమ బతుకులు బాగుపడతాయని నిరుద్యోగులు అనుకున్నారు. దాదాపు పదేళ్ల తర్వాత గ్రూప్1 నోటిఫికేషన్ వేస్తే ఎంతో సంబురపడ్డారు. పొట్ట కూటికి పైసా లేకపోయినా లక్ష రూపాయలు అప్పు తెచ్చి మరీ కోచింగులకు వెళ్లారు. రాత్రి పగలూ తిండీ తిప్పలు, నిద్ర లేకుండా కష్టపడి చదివారు. ఎలాంటి పండుగలు, సంబురాలు లేకుండా అన్నింటిని వదిలేసి.. ప్రపంచంతో సంబంధాన్ని తెంచుకుని మరీ చదివారు. ఎట్టకేలకు పరీక్ష రాశారు. తీరా ఫలితాల కోసం చూస్తుంటే పేపర్ లీక్ అంటూ గుండెల్లో పెద్ద బాంబ్ పడింది. 'ఆ షాక్ నుంచి తేరుకునే లోగానే గ్రూప్1 ప్రిలిమ్స్ రద్దంటూ ఆదేశాలు. ఈ షాక్ నుంచి తేరుకునేలోపే మళ్లీ పరీక్ష పెట్టారు. అక్కడా అవకతవకలే జరిగాయి. మళ్లీ పరీక్ష రద్దు అనే వార్త విని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లూ పడిన కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైందని ఆవేదన చెందుతున్నారు. ఈ పరీక్ష రాసిన వారంతా శారీరకంగా మానసికంగా కుంగిపోతున్నారు. లక్షరూపాయలతో వాళ్లు కోచింగ్ తీసుకున్నారు. ఇప్పుడు ఆ కోచింగ్ అంతా వృధా అయింది. కేసీఆర్ సర్కారే ఆ డబ్బు వాళ్లకు చెల్లించాలి. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించే సత్తాలేని కేసీఆర్ ప్రభుత్వమే నిరుద్యోగులకు లక్ష రూపాయల భృతి ఇవ్వాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రతి పరీక్ష నిర్వహించడంలోనూ ఈ ప్రభుత్వం విఫలమైందంటూ బండి సంజయ్ ధ్వజమెత్తారు. గ్రూప్1 పరీక్ష నుంచి పది, ఇంటర్, డిగ్రీ ఇలా అన్ని పరీక్షలు నిర్వహించడంలో కేసీఆర్ ఫెయిల్ అయ్యారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఓవైపు విద్యార్థుల భవిష్యత్.. మరోవైపు నిరుద్యోగుల జీవితాలు అంధకారంలోకి వెళ్లిపోతున్నాయని అన్నారు. గ్రూప్ 1 రాసిన వారందరికీ రూ.లక్ష భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి బకాయిలతో సహా చెల్లించాకే ఓట్లు అడగాలని అన్నారు."కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీకి ఏ టీమ్ లాంటింది. కేసీఆర్ ఇప్పుడు ప్రకటించిన జాబితా కరెక్టు అని అనుకుంటున్నారా. అదేం లేదు.. ఇప్పుడున్న వారిలో సగం మందికి కేసీఆర్ బీఫామ్‌లు ఇవ్వరు. ఎందుకంటే మిగతా సగం సీట్లు కాంగ్రెస్ నాయకుల కోసం రెడీగా ఉంచారు. వాళ్లు గెలవగానే డబ్బులిచ్చి బీఆర్ఎస్‌లోకి రమ్మంటారు. ఇదంతా బీఆర్ఎస్‌కాంగ్రెస్ ఆడుతున్న నాటకం. కానీ దీన్ని ప్రజలెప్పుడో గమనించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీనే గెలిపిస్తారు." అని బండి సంజయ్ అన్నారు.



# సత్య దూరమైన మాటలు రాహుల్ గాంధీకి అలవాటే

- **మరోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే**
- **ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణలో అధికారంలోకి వస్తామన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్న కవిత.. సత్య దూరమైన మాటలు చెప్పడం రాహుల్ గాంధీకి అలవాటేనని పేర్కొన్నారు. మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్లో మాత్రం కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజస్థాన్లోనూ తిరిగి అధికారం చేజిక్కించుకుంటామని తెలిపారు. ఆదివారం దిల్లీలో జరిగిన 'ది కాంక్లేవ్ రెండో ఎడిషన్' చర్చా కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నామని కవిత పేర్కొన్నారు. ఇదే సమయంలో పార్లమెంట్ ఎన్నికలకు మరో 6 నెలల ముందు ఈ బిల్లును ప్రవేశపెట్టడం రాజకీయ స్టంట్ అని విమర్శించారు. బీసీలకు కోటాపై కొట్లాడతామని ఆమె స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ పార్టీని నమ్మిన వారికి న్యాయం చేస్తాం

- **ఎన్నికల్లో మల్కాజ్ గిరి నుండి పోటీ చేస్తా**
- **- మధు యాష్కీ**

**అల్వాల్ ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీని మొదటి నుండి నమ్ముకుని ఉన్నవారికి కచ్చితం గా న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ అన్నారు. అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కొత్త వారిని ఆహ్వానించినప్పటికి కాంగ్రెస్ పార్టీ కి కట్టుబడి ఉన్న నాయకులను ఎట్టి పరిస్థితుల్లో విస్మరించేది లేదని స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ తో సీఎల్పీ నాయకుడు బట్టి విక్రమార్క ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ లు సమావేశం అయ్యారు. అనంతరం మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులను పార్టీని నమ్ముకుని ఉన్న వారికీ సరైన ప్రాధాన్యత కల్పిస్తాం. జిస్కి జితిని ఆబాది ఉస్కో ఉత్న హక్ అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ టికెట్ల సీట్ల కేటాయింపు జరగలేదని అన్నారు. మైనంపల్లికి టికెట్ ఇస్తారని జరుగుతున్న ప్రచారం సరికాదని, కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ సమావేశమైన అనంతరం నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మల్కాజ్ గిరి నియోజకవర్గం నుండి పోటీ చేయడం ఖాయమని అన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ విహెచ్ హనుమంత రావు చర్చలు జరిపారని తెలిపారు. మల్కాజ్ గిరి నుండి మైనంపల్లి కి టికెట్ కేటాయించే అంశంపై పార్టీ ఇంకా నిర్ణయంతీసుకోలేద ని పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుటుంబానికి ఒకటే టికెట్ అనే ఉదయపూర్ డిక్లరేషన్ ఇక్కడ కూడా వర్తిస్తుందన్నారు.

# దండుపాళ్యం పాలనకు ఆరు నెలలే టైమ్

**విశాలభారతి, ఏపీ బ్యూరో:** ఏపీలో ముందస్తు ఎన్నికలొస్తే మూడు నెలలు, షెడ్యూల్ ప్రకారం జరిగితే ఆరునెలల్లో సైకో జగన్ దండుపాళ్యం గ్యాంగ్ చాప్టర్ క్లోజ్ అవబోతోందని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సెటైర్లు వేశారు. సోమవారం నాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..''మహా నియంతలే మట్టిలో కలిసిపోయారు, నువ్వెంత?.నీ అధికార మదం ఎంత సైకో జగన్?. ఐటీ ఉద్యోగుల ర్యాలీని అడ్డుకునేందుకు రాష్ట్ర సరిహద్దులో యుద్ధవాతావరణం సృష్టించావు. అంగన్వాడీ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరితే, మహిళలు అని చూడకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధం అమలు చేశావు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న తెలుగుదేశం శ్రేణులపై ఉక్కుపాదం మోపుతున్నావు. ప్రభుత్వ అరాచక విధానాలు ప్రశ్నిస్తే దౌర్జన్యం, నిలదీస్తే నిర్బంధం. ప్రజాతిరుగుబాటుని అణిచివేస్తే, అధికమవుతుంది. నీ అరాచక పాలన అంతం ఖాయం. ఖాకీలని అడ్డుపెట్టుకుని ఇంకెన్నాళ్లీ ఫ్యాక్షన్ స్వామ్యం సైకో జగన్!'' అని నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు





# కుల మతాలకు అతీతమైన పండుగ వినాయక చవితి





## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫార్చ్యూన్ డెవలపర్స్ ఎండి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

### దాదాపు వెయ్యి మంది వరకు హాజరు.

**విశాల భారతి,వరంగల్:** రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎస్ ఆర్ ఆర్ ఫార్చ్యూన్ డెవలపర్స్ ఎండి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా గణపతి దేవుడికి పూజలు నిర్వహించి ప్రజలందరూ కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ వినాయక చవితి అని ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని బొడ్రాయి గజానన కమిటీ సభ్యులనలో ఉత్సాహాన్ని నింపారు, యువత అన్ని రంగాలలో ముందుకు రాణించాలని దానికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు. కొండాపురం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పొలాస మహేందర్,పెద్దగోని సంతోష్,కొండ యాకయ్య,బొమ్మ రవి,అవిరెండ్ల అశోక్,కోలా నరేష్,అరవింద్,రాకేష్, రాజు,ఉమేష్ జక్కుల కుమారస్వామి,మేడి కుమారస్వామి, మురళి,ప్రశాంత్ మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.











# ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

- సిపి స్టీఫెన్ రవీంద్ర
- అసెంబ్లీ ఎన్నికలపై సైబరాబాద్ సీపీ కో-ఆర్డినేషన్ మీటింగ్

**హైదరాబాద్ ,విశాలభారతి:**రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహకంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధ్యక్షతన రెవెన్యూ, జీఎస్టీ, పోలీస్ శాఖలతో పాటు రంగారెడ్డి జిల్లా, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్ లతో కీలక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ను సమర్థవంతంగా, పారదర్శ కంగా నిర్వహించేందుకు వ్యయ పర్యవేక్షణ ఆవశ్యకతను గూర్చి వివరించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా



సాగేందుకు పోలీసు మరియు సివిల్ అడ్మినిస్ట్రేషన్ కసరత్తులను అమలు చేయాలని భారత ఎన్నికల సంఘం సూచనలు తప్పనిసరి చేసిందని అన్నారు. అనంతరం జీఎస్టీ సమావేశం లో తెలంగాణ రాష్ట్రానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఖర్చుల పర్యవేక్షణ కు అనుసరించాల్సిన చర్యల గురించి, ఎన్ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య సమన్వయం గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డి. అమోయ్ కుమార్ ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ ఐఏఎస్, మల్కాజిగిరి డివిజన్, క్రైమ్స్ డిసిపి కల్మేశ్వర్ శింగెనెవార్, ఐపిఎస్., డిసిపి ఎస్బి రాచకొండ బాలస్వామి ఐపిఎస్, డిసిపి ఎలక్షన్ సెల్, సైబరాబాద్ అశోక్ కుమార్, జిఎస్‌టి డివై.కమీషనర్ ఎం. బాలాజీ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.శాంత కుమారి, ఇతర జిల్లాల రెవెన్యూ, జీఎస్టీ, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి**:పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ వెస్ట్ కమల నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం రాష్ట్ర కార్మిక ఉపాధి నైపుణ్యత శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి , మనోరంజన్ రెడ్డి లు కాలనీ వారి సమక్షంలో గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సకల విఘ్నలను లను తొలగించే గణాధిపతిని పూజించి స్వామి కృపకు పాత్రులు కావాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ కమల నగర్ కాలనీ అధ్యక్షులు చిందం పాండు, సోమలింగం గౌడ్, గీరోజు ఉపేంద్ర చారి, నారాయణరెడ్డి, భూపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోరెసింగ్, లగ్గాని సోమేశ్ గౌడ్ వాసుదేవ రెడ్డి,స్వరూప్ సింగ్, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.



# రెజ్లింగ్ లో సత్తా చాటిన బీసీ వెల్ఫేర్ స్టూడెంట్స్

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ జూకల్ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే కాలేజీ స్టూడెంట్స్ అండర్ 14 విభాగంలో రెజ్లింగ్లో స్టేట్ థర్డ్ ప్రైస్ గెలుచుకొని ఔరా అనిపించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్, మనోజ్ లను ప్రిన్సిపల్ లక్ష్మణ్ గౌడ్ సోమవారం స్కూల్ క్యాంపస్ లో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ శివశంకర్, పిఈటి రామారావు, టీచర్లు శ్రీ లక్ష్మి, బాలామణి, గోవింద రావు, విజయ్ కుమార్, వెంకటేశం, సుల్తాన్, శ్రీనివాస్, గుండె రావు రాములు, విజయలక్ష్మి, అనిల్ కుమార్, సంగ్రామ్, బాలాజీ రాములు నాయక్, గోవింద నాయక్, సంజీవ్, ప్రభాకర్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# బలహీన వర్గాలను హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలి

- **యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం జిల్లా కోఆర్డినేటర్ అనగోనీ మహేష్ గౌడ్**



**సైదాపూర్, విశాల భారతి:**రానున్న ఎన్నికలలో హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ సంఖ్యలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు అన్ని పార్టీలు.. ఎమ్మెల్యే టికెట్ లు ఇవ్వాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ మహేష్ గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్ని రాజకీయ పార్టీలు అధిక సంఖ్యలో టికెట్ లు ఇవ్వాలని జనంలో సగం మనంగా ఉన్న కులాలను పక్కన పెట్టి అగ్రకుల నాయకులకు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని బలహీన వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చెప్పటాడానికి అందరం కలిసి పార్టీలకు అతీతంగా పనిచేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు తాల్లపెల్లి తిరుపతి గౌడ్ , పద్మశాలి సంఘం జిల్లా నాయకులు తిరుపతి, గౌడ జాగృతి జిల్లా కార్యదర్శి పడాల మొగిలి గౌడ్, బీసీ యువజన సంఘం నేతలు వెంకటేష్, నరేష్ ,అశోక్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 500 లకే గ్యాస్ సిలిండర్

- **కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం మోతె గ్రామంలో పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ తొమ్మిదిన్నరేళ్ళలో బిఆర్ఎస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆడబిడ్డలకు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**మనూర్ మండలంలోని ఉసిరిక పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ పాటిల్, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రావు పాటిల్, గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.



# మహిళా సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలి

- **పాలడుగు ప్రభావతి**

**చిట్యాల, విశాలభారతి:** మహిళా ]సమస్యల పరిష్కారం కై ఐక్యంగా ఉద్యమించాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జీపు యాత్రలో పాల్గొని ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన సామాన్య కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలు తగ్గించి, రేషన్ షాపుల ద్వారా పద్నాలుగు రకాల నిత్యావసర వస్తువులు పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు తుమ్మల పద్మ, బి ఇందిరా, నాగమణి, లక్ష్మమ్మ, యాదమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.



# బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవాల జోరు

- **స్వచ్ఛందంగా తమ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్న పలు గ్రామాల ప్రజలు**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవాల జోరు కొనసగుతోంది. నియోజకవర్గ నలు మూలల అన్ని గ్రామాల నుంచి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. అన్ని విధాల అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కే మా మద్దతు అంటూ ఆయా మండలాల్లో గ్రామాల్లోని పలు కుల సంఘాలు స్వచ్ఛందంగా ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నాయి. తాజాగా భీమ్గల్ మండలం మెండోరా గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం 50 కుటుంబాలు, ముదిరాజ్ సంఘం 23 కుటుంబాలు, యాదవ సంఘం 45 కుటుంబాలు, కుమ్మరి సంఘం 30 కుటుంబాలు, అన్ జి మాన్ కమిటీ(ముస్లిం కమిటీ) కుటుంబాలు, రజక సంఘం 20 కుటుంబాలు, బాల్కొండ మండల కేంద్రానికి చెందిన మదీనా కాలనీ ముస్లిం కమిటీ 102 కుటుంబాలు, పలు సంఘాల వారు బిఆర్ఎస్ పార్టీ,కేసిఆర్, వేముల ప్రశాంత్ రెడ్డికి ఎన్నికల్లో తన వెంట ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేసిన పత్రాలను స్థానిక నాయకులకు ఇచ్చి తమ మద్దతు తెలియజేశారు.

# ఈ నెల 27న ఉచిత కంటి వైద్య శిభిరం

**ఆమనగల్లు, విశాల భారతి**:లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. కంటి చూపు మందగించిన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు, ఈ శిభిరానికి వచ్చే వారు తమ గుర్తింపు కార్డులను ఆధార్, రేషన్ కార్డులను ఖచ్చితంగా తీసుకురావాలని పాషా కోరారు. ఈ అవకాశాన్ని మండల పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# మంత్రి ప్రశాంత్ రెడ్డి పాలన అంతా అవినీతి మయమే

- **కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:** మంత్రి ప్రశాంత్ రెడ్డి పాలన అంతా అవినీతి మయమే అని బాల్కొండ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. సోమవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి తొమ్మిదిన్నర సంవత్సరల నుండి ప్రజలను పట్టించుకోకుండా కమిషన్ల కోసం ఎగబడి ఇప్పుడు ఓట్ల కోసం కుల సంఘాలకు ప్రొసిండింగ్ లు ఇస్తూ ప్రజలను మరోమారు మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డికి గూండాలను పెట్టుకొని ప్రశ్నించిన ప్రజలపై దాడులు చేసిన చరిత్ర ఉందని అన్నారు. ఇప్పుడు గణపతి మండపాల వద్దకు తిరుగుతూ చందాలు ఇస్తూ యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారని అన్నారు. మంత్రి అవినీతిపై ప్రజలు తిరగబడి తరిమికొట్టాలని సునీల్ పిలుపునిచ్చారు. అన్ని మండలాల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కొప్పోలు సంగమేశ్వర ఆలయంలో సంగప్ప ప్రత్యేక పూజలు

**శంకరంపేట్, విశాల భారతి:**మెదక్ జిల్లా శంకరంపేట మండలం కొప్పోలు ఉమా సంగమేశ్వర ఆలయంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. మహాశివుడి ఆశీస్సులతో రాష్ట్రం పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించినట్టు సంగప్ప తెలిపారు. సంగప్ప వెంట బిజెపి నిజాంపేట మండల అధ్యక్షుడు కాశీనాథ్, పార్టీ సీనియర్ నాయకులు సాయిరాం, అనిల్, కోలపల్లి సురేష్, నర్సింలు, పట్నం మాణిక్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన ప్రైవేటు పాఠశాలల కమిటీ ఎన్నిక

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నూతన కమిటీని నాడు జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎండి జమీరుద్దీన్ ప్రధాన కార్యదర్శి గా వి శంకర్ కోశాధికారి గా కె శ్రీధర్ లని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి పాటుపడతామని అలాగే ఎలాంటి సమస్య ఉన్న కమిటీలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని కమిటీ అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఏ.శ్యాంసుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్గెాంగ్ డర్, జిల్లా టౌన్ ప్రధాన కార్యదర్శి జాన్రెడ్డి మండల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్ బరిలో డాక్టర్ సి ఆర్ కె ప్రసాద్

**మేడిపల్లి,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తొమ్మిది సంవత్సరాల తర్వాత తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్స్ మొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నందున తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ ఫోరం టిఎస్ డి ఎఫ్ తరఫున 13 మంది వివిధ రంగాల్లో పనిచేస్తున్న సీనియర్ డాక్టర్లు ఇంతకు ముందు తెలంగాణ ఉద్యమం మరియు తెలంగాణ డాక్టర్స్ జేఏసీలో పనిచేసిన అనుభవం ఉన్న ఈ ప్యానెల్ ను గెలిపించి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్లో ఒక మంచి మార్పు తెచ్చుకోవాలని తెలంగాణలో ప్రాక్టీస్ చేస్తున్న డాక్టర్ల అందరికీ నా విజ్ఞప్తి



నా సీరియల్ నంబర్ 66 డాక్టర్ సి ఆర్ కె ప్రసాద్ గుర్తుపెట్టుకుని నన్ను మరియు మా ప్యానల్ ను మీ ఓటుతో దీవించగలరని మనవి



# పద్మశాలి సంఘం వినాయక మండపాన్ని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్పా సోమవారం శంకరంపేట్ పట్టణం, మండలంలోని పలు వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. వినాయక నవరాత్రులు హిందువుల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా సంఘటితం చేసేందుకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. శంకరంపేట్ పట్టణంలో వివిధ మండపాల తో పాటు కొత్తపేట్, నారాయనీపల్లి, రామోజీ పల్లి, ఉత్తూలూరు, కొలపల్లీ తోపాటు బిబిపేట్, ఖాజాపూర్, సంజీవనరావుపేట్ గ్రామాల్లో వినాయక మండపాల్లో సంగప్ప పూజలు నిర్వహించారు. ఈ మేరకు శంకరంపేట మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మ శాలి సంఘం ప్రతినిధులు వినాయకుడి లడ్డుతోపాటు తీర్థ ప్రసాదాలను సంగప్ప కు అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు మల్లేశం, లింగం, డాక్టర్ అనిల్ తో పాటు బిజెపి నాయకులు కాశీనాథ్, సాయిరాం, బద్రి, అనిల్, నర్సింలు, పట్నం మాణిక్, నీలి ఈశ్వర్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ లో చేరిన యువకులు

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం దేవక్కపేట్ గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వాన్ని బలపరచి, కాంగ్రెస్ పార్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చేరినవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కామ్రేడ్ యాకూబ్ రెడ్డికి నివాళులు

**చిట్యాల,విశాలభారతి**:సిపిఎం సీనియర్ సభ్యులు కామ్రేడ్ నన్నూరి యాకూబ్ రెడ్డి మరణం పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో సోమవారం నాడు కామ్రేడ్ యాకూబ్ రెడ్డి పార్థివదేహం పై ఎర్రజెండా కప్పి ,పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు అభిమానిగా ఉండి, ఎక్కడ సిపిఎం సభలు జరిగినా వెళ్లేవారని, రైతు సమస్యల పరిష్కారం కోసం, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా బిడ్డగా ఉండాలని ఆకాంక్షించే వారని అన్నారు వారి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి తమ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. యాకూబ్ రెడ్డికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు,గుడిసె లక్ష్మీ నారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ మేడి పాపయ్య, గుణగంటి కృష్ణయ్య, మేడి గోపాల్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల్ రెడ్డి, మెండే సైదులు, గంట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించిన టిడిపి

**బెల్లంపల్లి, విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణములోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరెస్టు చేసి 16 రోజుల రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచారని.. చంద్రబాబుని సిబిఐ వారు ఎన్ని ముప్పు తిప్పలు పెట్టిన కూడా నీతి నిజాయితీగా వారు సిబిఐ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పినటువంటి గొప్ప నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని అన్నారు. ఎన్ని రోజులు రిమాండ్ లో ఉంచినా కూడా నిప్పులాగా కడిగిన ముత్యం లాగా ఒక మహా నాయకుడిగా బయటికి వస్తారని మా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు కూడా ఇట్టి దుర్మార్గమైన చర్యను ఖండిస్తున్నారు అని అన్నారు. తక్షణమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం క్షమాపణ చెప్పి.. విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ పక్షాన బెల్లంపల్లి నియోజకవర్గం నుండి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. లేనియెడల తెలంగాణ యావత్తు రాష్ట్రంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేస్తున్నామన్నారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టి మణి రామ్ సింగ్, టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఓ జీవరత్నం, టిఎన్టియుసి జిల్లా నాయకులు బొల్లు మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి హసన్, బెల్లంపల్లి ఏరియా కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె నారాయణ, ఎస్ కే తాహెర్, ఏ సదానందం, ఈ రాజేశ్వర్, ఏం రాజయ్య, కె గణేష్, తాటిచెర్ల శంకర్, బిట్ట గోపాల్, గైనీ చంద్రశేఖర్, గాండ్ల సదానందం, ఎం పుల్లయ్య, జి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసా

■ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మోతె, విశాల భారతి:** సీఎం సహాయ నిధి సద్వినియోగం చేసుకోవాలని అని కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు ఇరువై మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి, యాభై ఒక్క మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ పేదలకు వరం అని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాల పితామహుడని ఆయన కొనియాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు.పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అని వివరించారు. ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్ధిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్ధిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్ గౌడ్, రామకోటయ్య,యూత్ అధ్యక్షుడు జానీ పాషా, ఎంపీడీవో వెంకటాచారి, ఎమ్మార్వో ప్రకాష్ రావు, ఎంపిటిసి పగడాల విద్యావతి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన

■ వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్

**సైదాపూర్, విశాల భారతి:**మండల కేంద్రంలోని వెన్కేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్ సమక్షంలో సోమవారం రైతులకు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు ఆయిల్ ఫామ్ పంటల ఆవశ్యకత,దాని లాభాల గురించి వివరించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల రైతులకు అధిక లాభాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ గణేష్, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జక్కి తిరుమల, రైతుబంధు సభ్యులు రమణాచారి, వార్డు సభ్యులు ఈరాల శ్రీనివాస్ కచ్చు రవి, బిక్షపతి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యకర్తలను పరామర్శించిన ఏమాజి

**బెల్లంపల్లి, విశాల భారతి:** కాసి పేట మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి కొయ్యల ఏమాజి సోమవారం పరామర్శించారు. బిజెపి మహిళా మోర్చ మండల అధ్యక్షులు రాజమ్మ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆమె కళ్ళకు ఆపరేషన్ చేశారు. ఇది తెలిసిన ఏమాజి ఆమె ఇంటికీ వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఏమైనా అవసరమైతే సహాయం చేస్తామని ధైర్యం చెప్పారు. అదే విధంగా మరో బిజెపి నాయకులు బాకి నరేష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఆయన ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

■ ఎస్సై జన్ను ఆరోగ్యం

**సైదాపూర్, విశాల భారతి:**విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం విద్యార్థులకు సూచించారు. ఆకునూరు ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్ జి ఎఫ్ వాలీబాల్ మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ ఆరోగ్యం.. వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కూడా వాలీబాల్ ఆటను ప్రస్తుతం ఆడుతున్నారని అన్నారు. తాను వాలీబాల్ జాతీయస్థాయి క్రీడాకారున్ని అని.. వాలీబాల్ కోటలోని తనకు ఎస్సై ఉద్యోగం వచ్చిందని అన్నారు. గెలుపోటములను విద్యార్థులు సమానంగా స్వీకరించాలని అన్నారు. ఆకునూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు రాజకుమార్ సెలవు దినాలలో కూడా విద్యార్థులకు వాలీబాల్ నేర్పిస్తున్నాడని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ ను ఎస్ఐ ఆరోగ్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి, ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రవీందర్ శ్రీనివాస్, రాజకుమార్, విష్ణువర్ధన్, చంద్రకళ, భూపతి, ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్, సుధాకర్, రవీందర్ రెడ్డి, జి సమ్మయ్య, విజయ్ కుమార్, కే సమ్మయ్య, స్వర్ణలత, అంబిక, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## శాంతిఖని గనిని పర్యవేక్షించిన మందమర్రి ఏరియా జీఎం మనోహర్

**బెల్లంపల్లి, విశాలభారతి:** బెల్లంపల్లిలోని శాంతిఖని భూగర్భ గనిని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ పర్యవేక్షించారు. మొదటగా వారు శాంతిఖని షాఫ్ట్ ద్వారా భూగర్భ గనిలోకి ప్రవేశించి బోల్టర్ మైనర్ యంత్రాన్ని పరిశీలించారు. అలాగే బోల్టర్ మైనర్ పనితీరు, ఉత్పత్తి కోసం అడిగి తెలుసుకున్నారు. మ్యాన్ రైడింగ్ పొడగింపు పనులు త్వరగా పూర్తి చేయాలని.. రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను గని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి ఆర్. విజయ ప్రసాద్, గ్రూప్ ఇంజనీర్ బసవరాజు, మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, రక్షణ అధికారి పి.రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు, సర్వే అధికారి రమేష్, జేఎమ్ఎస్ అధికారి మిశ్రా, గని అధికారులు పాల్గొన్నారు.



## జికె రెడ్డి యూత్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ధర్పల్లి, విశాల భారతి:**వినాయక చతుర్థి సందర్భంగా జికె రెడ్డి యూత్ సంఘం ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద యజ్ఞ హోమాలు నిర్వహించి అనంతరం అన్నదాన సత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నల్లసారిక హన్మంత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పీసు రాజ్ పాల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన సత్రాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని జికె రెడ్డి యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి, ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్ , విడిసి చైర్మన్ ర్గుల రాజేశ్వర్, పత్తెపూర్ గంగారెడ్డి, బూర్గుల రాజేశ్వర్, సి. గంగారెడ్డి, వెంకటేశ్వర్లు, ఆర్మూర్ కోటేశ్వర్, నల్ల గంగారెడ్డి, కే. వెంకట్ రాజ్, ఎర్రోళ్ల వెంకటి, బూర్గుల గోపాల్, గన్నారం రాములు, లక్ష్మణ్,నల్ల గంగారెడ్డి, గడ్డం తిరుపతి, పుప్పాల సుభాష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వాలీబాల్ విజేతలు వీరే

**సైదాపూర్, విశాల భారతి:**అండర్ 17 బాలికల విభాగంలో ప్రథమ ఆకునూరు ఉన్నత పాఠశాల, ద్వితీయ వెన్నంపల్లి ఉన్నత పాఠశాల, అండర్ 14 బాలికల విభాగంలో ప్రథమ ఆకునూర్ పాఠశాల, అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ ఆకునూర్ ఉన్నత పాఠశాల, ద్వితీయ మోడల్ స్కూల్, సోమవారం అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ ఎం జె పి గురుకులం సైదాపూర్, ద్వితీయ గొడిశాల ఉన్నత పాఠశాలలో సాధించాయి. గెలుపొందిన విజేతలకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి చేతుల మీదుగా అందజేశారు. జిల్లాస్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.



## ముగిసిన ఆజాది కా అమృత్ మహోత్సవ్

■ మేరీ మట్టి - మేరా దేశ్ కార్యక్రమం

**ఆమనగల్లు, విశాల భారతి:**భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా ఆజాది కా అమృత్ మహోత్సవ్ ముగింపు వేడుకల సదర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న "మేరీ మట్టి మేరీ దేశ్" కార్యక్రమాన్ని కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికి నా దేశం నా మట్టి అనే భావన కలగాలని, దేశంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి దేశ చరిత్రను, సాధించిన ఘనతను తెలుసుకోవాలని అన్నారు. దేశం కోసం జీవితాలను పణంగా పెట్టి అమరులైన వీరులను ప్రతి గ్రామం స్మరించుకోవాలని ఈ కార్యక్రమాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ పరిధిలో 45 నివాస గృహాల నుండి చారిత్రాత్మక ప్రదేశాల నుండి మట్టిని సేకరించి కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ పీడీ డిఆర్డిఓ, రంగా రెడ్డి, ఎపిడి సక్రియా, ఏపీఎం రాజేశ్వరి, వార్డు సభ్యులు మల్లయ్య, మహేష్, వీఓలు లావణ్య, శైలజ, వనిత, నాయకులు జహంగీర్ అలీ, సత్యం, రాంచందర్ నాయక్, మహేష్, శ్రీను, పంచాయితీ కార్యదర్శి రాఘవేందర్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపిన అంగన్వాడీలు

**బెల్లంపల్లి, విశాల భారతి:**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంగన్వాడీలు నల్ల దుస్తులు ధరించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వీరి నిరసన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ.. టిఆర్ఎస్ పార్టీ మహిళా మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మీరు కూడా ఒక మహిళ అయి ఉండి తోటి మహిళలు ఎటువంటి పనులు చేస్తారో మీకు తెలియదా? పిల్లలకు టీకాలు వేస్తూ ఇంకా అనేక ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారు చేసే సేవ ఎలా ఉంటుందో అందరికీ తెలుసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయలు పాల్గొన్నారు.



## ఈ పంచాయతీ ఆపరేటర్లను జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలి

**నారాయణఖేడ్, విశాల భారతి:**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లను జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని పై అధికారులకు మా విన్నపం తెలియజేయాలని కోరుతూ మండల ఎంపీపీ మహిపాల్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కంప్యూటర్ ఆపరేటర్లు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో టెక్నికల్ వ్యవస్థలో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న మాకు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ లేదా సమాన హోదా కల్పించాలని కోరారు. ప్రభుత్వం మా డిమాండ్లు నెరవేర్చకపోతే ఈనెల 27 నుంచి సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండలం ఈ పంచాయతీ టెక్నికల్ టెక్నీషియన్లు జన్నుబాయి, సుదర్శన్లు పాల్గొన్నారు.



## పి హెచ్ సి సబ్ సెంటర్ ని సందర్శించిన విజయ్ గాంధీ

**బూర్గంపహాడ్, విశాల భారతి:** బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర లోని ప్రాథమిక హెల్త్ కేర్ సబ్ సెంటర్ ని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు&మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ సోమవారం నాడు సందర్శించారు. అక్కడ ఉన్న వ్యాధిగ్రస్తులను వారి బాధలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బూర్గంపాడు మండల పరిధిలోని పరిసర ప్రాంత ప్రజలకు డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్స్, లాంటి విషజ్వరాలు ప్రభులుతుండటం, మరోప్రక్క స్థానిక వైద్యశాలలో వైద్యసిబ్బంది తక్కువగా ఉండడంతో సందర్భనలో భాగంగా డి.యం.హెచ్.ఓ కి చరవాణి ద్వారా సంప్రదించి సిబ్బందిని పెంచాలని వారు కోరారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా అన్నీ మండల కేంద్రాలలో ఇదే తరహాలో ఉంది కాబట్టి వెంటనే గ్రామాల్లో మెడికల్ క్యాంపులు, శానిటైజేషన్,దోమతెరలు పంపిణీ చేయాలని వారు అన్నారు, తదితర ప్రజాఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు పటిష్టపరిచేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## అలుపెరుగని కార్మికోద్యమ నేత కామ్రేడ్ ముక్తార్ పాష

- ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్

**మహబూబాబాద్/ కేసముద్రం, విశాల భారతి:** పెంకు కార్మికుల, హమాలి, భవన నిర్మాణ తదితర అసంఘటిత కార్మికుల హక్కుల కోసం, సింగరేణి కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన కార్మిక యోధుడు కామ్రేడ్ ముక్తార్ పాషా అని అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషా 3వ వర్ధంతి పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ పాష చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ దేశంలోని అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సుదీర్ఘ పోరాటం చేశాడని ఆ క్రమంలోనే ఐఎఫ్టియు అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడని అన్నారు. ముక్తార్ పాస్ నిర్వహించిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే పెంకు,ఇటుక బట్టీల కార్మికులు మెరుగైన సౌకర్యాలు సాధించుకోగలిగారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులు హరిస్తున్న ఈకాలంలో పాషా లేకపోవడం పూడ్చుకోలేని నష్టమన్నారు. కార్మికులు తమహక్కుల రక్షణ కోసం బలమైన ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన సమయంలో పాషా మరణం కార్మికోద్యమాలకు తీరని లోటని అన్నారు. ఐఎఫ్టీయు పిలుపుమేరకు ఈ నెల 24 నుండి 30 వరకు పాషా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు బట్టు నాగేశ్వరరావు, నూకల లింగస్వామి, ఏసల్ల లింగస్వామి, కంచ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగాల కోసం యువత ఉద్యమించాలి

- పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్

**తిరుమలయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకటనారాయణ భవనంలో నిర్వహించిన పి వై ఎల్ పాలేరు డివిజన్ 8వ మహాసభ పి వై ఎల్ డివిజన్ ఉపాధ్యక్షులు మామిడాల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు సెంచరీ దాటిన అమలులో మాత్రం డక్ అవుట్ అయ్యిందని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడమే కాకుండా, విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్యా ,ఉద్యోగ ఉపాధి, అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య, కమ్మకోటి నాగేశ్వరరావు , ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ అధికార గద్దెనెక్కినప్పటినుండి దళిత, గిరిజన, బడుగు, బలహీన ,అట్టడుగు ఆదివాసి వర్గాలపై బిజెపి ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు కులం, మతం, సనాతన ధర్మం పేరిట దాడులు, దౌర్జన్యాలు, హత్యలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య మోడీ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారపీఠం ఎక్కాలనే వక్రబుద్ధితో కుల, మత, జాతి వైశామ్యాలు రెచ్చగొట్టడంతో ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు ప్రతిష్టలు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మలిదు నాగేశ్వరరావు, పి వై ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సి వై పుల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు రాయల రవికుమార్, తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ ప్రజల ప్రజాస్వామిక హక్కులను, ప్రశ్నించే గొంతులను, స్త్రీల మానప్రాణాలు రక్షించలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశాన్ని మతోన్మాద ఫాసిజం నుండి రక్షించుకునేందుకు యువత ప్రగతిశీల బాబాజాల వ్యాప్తి ఉద్యమాల్లో క్రియశీలక భాగస్వాములు కావాలని కోరారు. తొలుత పి వై ఎల్ జండాను డివిజన్ ఉపాధ్యక్షులు మామిడాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు..

*అనంతరం పి వై ఎల్ పాలేరు డివిజన్ అధ్యక్షులుగా గోకినపల్లి నరేష్, ప్రధన కార్యదర్శి మామిడాల వెంకటేష్ ఉపాధ్యక్షులు తోట రమేష్ సహాయ కార్యదర్శి పరికపల్లి మధు కోశాధికారి తోకల సంపత్ లా తోపాటు ఏడుగురితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలింగం, పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని, అరుణోదయ జిల్లా నాయకులు వెంకన్న, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ సందేశం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మోహన్ రెడ్డి, నాయకులు సంపత్, బి శ్రీనివాస్, మధు, శ్రీకాంత్, సతీష్, నవీన్ ,వినోద్ కుమార్, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## రెడ్యానాయక్ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం


**మహబుబాబాద్/ కురవి, విశాల భారతి:** మహబుబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గము అభివృద్ధి చెందాలంటే కేవలం రెడ్యానాయక్ తోనే సాధ్యం అని కురవి మండలం వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, కాంపల్లి మాజీ సొసైటీ చైర్మన్ భీకోజీ నాయక్ లు అన్నారు. నేడు సిరోల్ మండలం చింతపల్లి గ్రామ పంచాయతీ పెద్దలాల్ తండాల్లో సర్పంచ్ మల్లు యష్మశ్రీ హరిందర్ బాబు సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో, రెడ్యానాయక్ సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందుబాటులో వస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలు డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో చెల్లవని అన్నారు. అభివృద్ధికి పర్యాయపదం రెడ్యానాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నాయక్, గ్రామ పార్టీ సోషల్ మిడియా అధ్యక్షుడు నరహరి, వార్డు సభ్యులు మంగమ్మ, ఉపెందర్, తండా పెద్ద మనుషులు మంగు, బోడ భధ్రు, లాల్ సింగ్, బోడ నేహ్రు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా రేషన్ బియ్యం దందా!

- పట్టపగలే గ్రామంలో పీడీఎస్ బియ్యం జమ
- చిన్న చిన్న వాహనాలతో డంపింగ్...
- పెద్ద వాహనాల్లో తరలింపు



**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలయపాలెం మండలంలో పట్టపగలే జోరుగా అక్రమ రేషన్ బియ్యం దందా అడ్డదారి పడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం సరఫరా చేస్తున్న చౌక బియ్యాన్ని కొందరు అక్రమార్కులు చాటుగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. తిరుమలయపాలెం మండల పరిధిలోని గ్రామాలలో అక్రమంగా పట్టపగిలే చౌక బియ్యాన్ని తరలిస్తున్నారు. మోటార్ సైకిల్ పై ఒక్కొక్క టిప్పుగాను మూడు మూటల చొప్పున తరలిస్తూ వీటి అన్నిటిని ఒక దగ్గర డంపింగ్ చేస్తూ అర్ధరాత్రి ఈ డంపింగ్ చేసిన మొత్తాన్ని పెద్ద వాహనాలలో రాష్ట్రాలు దాటిస్తున్నారు. బ్యాచిలు బ్యాచిలుగా ఏర్పడి ఇలాంటి దందాలు నిర్వర్తిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టి పట్టనట్టుగా ఉంటున్నారు. ఒక్కొక్క గ్రామానికి ముగ్గురేసి చొప్పున పట్టపగలే అందరూ చూస్తుండగానే ఇండల్లోకి చేరబడి ఈ చౌక బియ్యాన్ని కొనుగోలు చేస్తుంటే కనీసం ప్రభుత్వ అధికారులకు ఈ వ్యవహారాలు తెలియకుండా ఎలా ఉంటాయని మండల ప్రజలు చెప్తున్నారు.



## గురుకులాల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోత్ సాయి కుమార్
- గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ చంద్రశేఖర్ కి వినతి

**మహబుబాబాద్/ పెద్ద గూడూరు, విశాల భారతి :** గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించని ప్రిన్సిపల్, వార్డెన్ ల పై చర్యలు తీసుకొవాలని, గురుకులాల పోస్టింగ్ లో అవకతవకలు జరిపిన ఆర్సిఓపై చర్యలు తీసుకొవాలి అని సోమవారం పెద్ద గూడూరు మండలం లో గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ చంద్రశేకర్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదు, అదేవిధంగా ఆర్సిఓ ఆఫీస్ పైనే ఉన్న మహిళా డిగ్రీ గురుకులంలో నాసరికమైన భోజనం పెట్టడంతో విద్యార్థినిలు తిండి తినలేక పస్తులు వుంటున్నారు అని, ఆర్సిఓ ఆఫీస్ దగ్గరలో ఉన్న మహిళ డిగ్రీ గురుకులంలోనే నాసరికమైన భోజనం పెడుతుంటే, మరి వివిధ గురుకులాల పరిస్థితి చాలా దారుణంగా ఉందని తెలిపారు. కనీసం విద్యార్థి సంఘాలను, విశ్లేషకులను గురుకులాల్లో రానివ్వకుండా సమస్యలను లోపలే దాస్తున్నారని, బయట ఆ నోట ఈ నోట వినడమే తప్ప ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లేకుండా పోయింది. దీని ద్వారా విద్యార్థులు మరియు విద్యార్థినులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా కేసముద్రం గిరిజన బాలికల గురుకుల ఆవరణ లో తక్షణమే ప్రహరీ గోడ నిర్మించాలని , జిల్లాలో ఉన్న అన్ని గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించే దిశగా చూడాలని, స్థానికంగా ఉండని వార్డెన్లపై, ప్రిన్సిపల్స్ పై , ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గురుకులాలు ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా గదులలో లైట్లు, ఫ్యాన్లు, మౌలిక వసతులు కరువయ్యాయి అవునా తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, సమస్యలు తప్పకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, మండల నాయకులు చరణ్,రాజేష్ లు పాల్గొన్నారు.



## ఘనంగా అన్నదాన కార్యక్రమం

- గణనాధుని కరుణ అందరిపై ఉండాలి
- డా. తెల్లం వెంకటరావు

**భద్రాచలం ,విశాల భారతి:** స్థానిక చర్ల రోడ్డు నందు పాంచజన్య సూపర్ మార్కెట్ వారి ఆధ్వర్యంలో శ్రీ గణపతి ప్రథమ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గణనాథుని దివ్య ఆశీస్సులు భద్రాచలం నియోజకవర్గం ప్రజలు అందరిమీద ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అదేవిదంగా పాంచజన్య సూపర్ మార్కెట్ యజమాని శ్రీనివాసుని, కమిటీ సభ్యులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నక్క ప్రసాద్, ఎండీ నవాబు, చిట్టిబాబు, మల్లెల లోకేష్, కొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు



## వీరాభిమన్యు యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**భువనగిరి టౌన్, విశాల భారతి:** భువనగిరి పట్టణంలోని శివ మట్టం నందు వీరాభిమన్యు యూత్ ఆధ్వర్యంలో గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రత్నపురం బలరామ్ , భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ సుదీర్ కృష్ణ మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నబోయిన ఆంజనేయులు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ , కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , అన్నదాత రత్నపురం పద్మ , వడపర్తి సర్పంచ్ కృష్ణా రెడ్డి , మరియు దక్షినేశ్వర స్వామి ఆలయం కమిటీ చైర్మన్ రత్న పురం శ్రీశైలం, దోసపాటి మురళి, రత్నపురం శ్రీరామ్, రాజశేఖర్, నీలం రమేష్, చల్లగురుగుల రఘు బాబు, జోగిని నవ్య శ్రీ, గణేష్ , బండారి వెంకటేష్, దోసపాటి హరీష్, చల్ల గురుగుల శివ, పూస విద్య సాగర్, తునికి ఆకాష్ తేజ, రత్న పురం శ్యామ్, రాము , కిరణ్, భాలు , భరత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## కళ్ళకు గంతలతో అంగన్వాడీలు వినూతన లో నిరసన

- సమ్మెకు మద్దతు తెలిపిన గ్రామపంచాయతీ కార్మికులు

**మణుగూరు, విశాల భారతి :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీ ఉపాధ్యాయులు కళ్లకు గంతలు కట్టుకొని సోమవారం వినూత్న నిరసన తెలియజేశారు. గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మణుగూరు మండలంలో ఎంపీడీవో కార్యాలయం ముందు కళ్లకు గంతలతో సమ్మె నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడీ చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు, సమ్మె విజయవంతం కావాలని సమ్మె ఖర్చులకోసం గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో వెయ్యి రూపాయలు అందజేశారు, అనంతరం గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికుల నాయకులు ఏం రంగా దొడ్డి శంకరయ్య మణెమ్మ సదానందం వ్యవసాకారంగా సంఘం మండల కార్యదర్శి పిట్టల నాగమణి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామల హేమలత మల్లేశ్వరి భారతి విజయ అరుణ సావిత్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసినఅన్నదాన కార్యక్రమం

- కరుణించి, దీవించిన వరుణ దేవుడు

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి మండల కేంద్రంలో గుడివాడ చౌరస్తా పంచకుల వద్ద ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కుటుంబ సమేతంగా తరలి వచ్చి వేలాదిగా పాల్గొన్న భక్తులు స్వామి ప్రసాదాన్ని భక్తి భావంతో మనసారా అరగించిన 3700 మంది భక్తులు సంయమనంగా సమిష్టికృషితో కనివిని ఎరుగని రీతిలో అద్భుత ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను దాతలను మనసారా ఆశీర్వదించిన భక్తులు ముఖ్య అతిథులుగా ఎస్ఐ తాళ్ల శ్రీకాంత్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరిన వీన్ కుమార్ జనగామ జిల్లా జడ్ ఫ్లోర్ లీడర్ పూస్కురి శ్రీనివాస రావు ఎంపీపీ నల్లానాగిరెడ్డి పాలకుర్తి సర్పంచ్ వీరమనేని.యాకంత రావు స్వామి అన్నదాన కార్యంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు విద్యావేత్తలు పురప్రముఖులు కమిటీ సభ్యులు శ్రేయోభిలాషులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు

**పాలకుర్తి, విశాల భారతి:** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం కనిస వేతనం ఇవ్వాలనికార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ పుష్పలత ఇచ్చారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ సమ్మె సందర్భంగా సమ్మె విరమిస్తే డిమాండ్లు పరిష్కారిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నెల రోజులు గడిచినప్పటికీ పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని సామాజికంగా ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాలు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక అణిచివేత వివక్షతకు గురి చేస్తుందని గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల కక్ష సాధింపు ధోరణి సారికాదరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఏ కుమార్ కొనసోతి రమేష్ గాదరి రాము పెద్దూరి సోమశేఖర్ సామ యాదగిరి పరంజ్యోతి లకావత్ యాకోబు వీర్ల అంజయ్య ఒడిశాల రాములు జలగం కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.




# ‘చంద్రముఖి 2’ అందరికీ నచ్చుతుంది

స్టార్ కొరియోగ్రాఫర్, యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ మూవీ ‘చంద్రముఖి 2’. అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా సెప్టెంబర్ 28న ఈ సినిమా విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ‘చంద్రముఖి 2’ చిత్రాన్ని శ్రీ లక్ష్మి మూవీస్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను యువి మీడియా నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో.. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ.. ‘రెబల్ తరువాత నాకు డైరెక్షన్ చేసే టైం కుదరలేదు. ఇలా చంద్రముఖి 2 సినిమాతో మీ ముందుకు వస్తున్నాను. తెలుగు ప్రేక్షకులు ఏమీ ఆశించకుండా ప్రేమిస్తుంటారు. నేను ఎప్పుడూ దేవుడ్ని చూడలేదు. ఈ ప్రేమ పేరే దేవుడని అనుకుంటున్నాను. నేను డ్యాన్స్ కంపోజ్ చేసిన ప్రతీ హీరో అభిమాని నాకు ఫ్యాన్ అయ్యారు. నాకు ఛాన్స్ ఇచ్చిన హీరోలందరికీ థాంక్స్. ఈ సినిమా విషయానికి వస్తే ఫస్ట్ థాంక్స్ సూపర్ స్టార్ రజినీకాంత్ గారికి చెప్పాలి. ఆయన నటించిన చిత్రంలో నేను నటించాను. వాసు గారు కథ చెప్పారు.. నేను చేయొచ్చా? అని అడిగాను. ఆల్ ది బెస్ట్ అని చెప్పారు. నా లైఫ్‌లో నేను ముగ్గురినీ ఎప్పుడూ మరిచిపోను. రజినీ కాంత్ గారు లేకపోతే నేను ఇక్కడ ఉండేవాడ్ని కాదు. మెగాస్టార్ చిరంజీవి గారు లేకపోతే మీ అభిమానం నాకు వచ్చేది కాదు. డైరెక్షన్ ఛాన్స్‌ను నాగార్జున గారు ఇచ్చారు. కీరవాణి గారికి మ్యూజిక్ తప్పితే ఇంకేం తెలియదు. అదే లోకంలో ఉంటారు. ఆయన సంగీత సారధ్యంతో మేం పని చేయడం ఆనందంగా ఉంది. నేను గ్రూప్ డ్యాన్సర్‌గా పని చేస్తున్నప్పటి నుంచీ పి. వాసు గారు ఇంకా దర్శకత్వం వహిస్తూనే ఉన్నారు. ఈ వయసులోనూ ఆయన చాలానే కష్టపడుతుంటారు. నా బాడీ లాంగ్వేజ్‌లో రజినీ సర్ స్టైల్, చిరంజీవి గారు డ్యాన్స్ ఉంటుంది. నా బాడీలోంచి రజినీ గారిని తీసేయడం వాసు గారికి పెద్ద టాస్క్ అయింది. ఎలా చేయాలా? అని అన్నయ్య రజినీకి ఫోన్ చేసి అడిగాను. ఆయన ఇచ్చిన సలహాతోనే కాస్త భయపడుతూ పని చేశాను. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. నిర్మాత సుభాస్కరణ్ గారు దివ్యాంగుల కోసం కోటి రూపాయల విరాళం ఇచ్చారు. నేను కూడా నా వంతు సాయం చేస్తున్నాను. ఇదంతా నా డబ్బు కాదు. ప్రేక్షకుల డబ్బులే. ప్రేక్షకుల నుంచే డిస్ట్రిబ్యూటర్లు, అక్కడి నుంచి నిర్మాతలు.. నిర్మాతల నుంచి మా వద్దకు వస్తుంది. కంగనా గారితో నటించాలని అందరికీ డ్రీమ్ ఉంటుంది. మహిమ గారు సెట్స్‌లో ఎప్పుడూ పాట పాడుతూనే ఉంటారు. నా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్’ అని అన్నారు.

# ఇటలీలో #గోపీచంద్32 రెగ్యులర్ షూటింగ్





మాచో స్టార్ గోపీచంద్‌తో దర్శకుడు శ్రీను వైట్ల కొత్త చిత్రం ఇటీవలే అనౌన్స్ చేశారు. అదే రోజు ముహూర్తం వేడుక కూడా గ్రాండ్ గా జరిగింది. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై ఫస్ట్‌క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. దర్శకుడు శ్రీను వైట్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసారు. ఫస్ట్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమయ్యే సౌత్ ఇటలీలోని మాటెరాలో కొన్ని అద్భుతమైన ప్రదేశాలను దర్శకుడు శ్రీనువైట్ల ఎక్స్‌ప్లోర్ చేయడం వీడియోలో చూడవచ్చు. ఈ హైవోల్టేజ్ యాక్షనర్ ప్రొడక్షన్ పార్ట్ రేపటి నుండి ప్రారంభమవుతుంది. సినిమా చాలా భాగం విదేశాల్లోని కొన్ని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించనున్నారు.

# రుద్రం కోట చిత్రాన్ని ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు

**నటి జయలలిత**



సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం `రుద్రంకోట`. ఏఆర్ కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. అనీల్, విభీష, అలేఖ్య హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రం ఈ నెల 22న స్క్రీన్ మాక్స్ సంస్థ ద్వారా 200 థియేటర్స్ కు పైగా విడుదలై పాజిటివ్ టాక్ తో రన్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ రోజు ఫిలించాంబర్ లో చిత్ర టీమ్ సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర సమర్పకులు, నటి జయలలిత మాట్లాడుతూ...`` మా రుద్రంకోట` చిత్రాన్ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులందరికీ మా టీమ్ అందరి తరపున ధన్యవాదాలు. అలాగే మీడియా వారు కూడా మా చిత్రానికి మంచి పబ్లిసిటీ ఇచ్చి పబ్లిక్ లోకి తీసుకెళ్లారు. విడుదలైన అన్ని ఏరియాల నుండి మంచి స్పందన వస్తోంది. కథ, కథనాలతో పాటు సంగీతం, దర్శకత్వం, నటీనటుల పర్ఫార్మెన్స్ , నా పాత్ర ఇలా ప్రతి అంశం గురించి ఆడియన్స్ మాట్లాడుతున్నారు. చూడని వారు మా చిత్రాన్ని చూసి ఇంకా పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా`` అన్నారు. దర్శకుడు రాము కోన మాట్లాడుతూ...`మా చిత్రాన్ని పబ్లిక్ లోకి తీసుకెళ్లి...మంచి రివ్యూస్ రాసి మాకు ఎంతో సపోర్ట్ చేస్తోన్న పాత్రికేయులకు ధన్యవాదాలు. జయలలిత గారు ఎంతో సపోర్ట్ చేశారు. మా టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. ఆ కష్టానికి తగ్గ ఫలితం ఈ రోజు మాకు దక్కింది. అందరికీ థియేటర్స్ దొరకడం పెద్ద సమస్యగా మారింది .. మాకు మాత్రం అలాంటి సమస్య లేకుండా స్క్రీన్ మాక్స్ వారు 200 థియేటర్స్ లో భారీగా రిలీజ్ చేశారు. ఇటీవల గుంటూరు లో కొన్ని థియేటర్స్ సందర్శించాం. చాలా మంచి స్పందన వస్తోంది. బి.గోపాల్ గారు, కాట్రగడ్డ గారు మా చిత్రాన్ని మెచ్చుకోని నాక సన్మానం చేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. మా చిత్రాన్ని ఇంకా పెద్ద సక్సెస్ చేయాలని ప్రేక్షకులను కోరుకుంటున్నా`` అన్నారు. హీరో అనిల్ మాట్లాడుతూ...``కంటెంట్ ఉంటే కొత్తవాళ్లనైనా ప్రేక్షకులు ఆదరిస్తారు అనడానికి మా సినిమా బెస్ట్ ఎగ్జాంపుల్. విడుదలైన అన్ని ఏరియాల నుంచి సినిమాకు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. శ్రేయాస్ మీడియా శ్రీను అన్న మా చిత్రానికి ఎంతో సపోర్ట్ చేశారు. అలాగే జయలలిత అమ్మగారు నాకు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిది. సినిమా ప్రారంభం నుండి ఈ రోజు వరకు ఎప్పుడూ విసుగు చెందకుండా మా సినిమా కోసం తపన పడ్డారు. నేను ఈ చిత్రంలో బాగా నటించగలిగాను అంటే మా దర్శకుడు రాము గారు కారణం. రివ్యూస్ పరంగా మంచి రేటింగ్స్ వచ్చాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా ఇది. ప్రతి ఒక్కరూ చూసి మా చిత్రానికి ఇంకా పెద్ద సక్సెస్ ఇస్తారని కోరుకుంటున్నా`` అన్నారు.

# న్యూజిలాండ్‌లో ‘కన్నప్ప’ అద్భుత ప్రయాణం



ప్రామిసింగ్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్ప అడ్వెంచరస్ జర్నీ నేడు న్యూజిలాండ్‌లో ప్రారంభం అయింది. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై విష్ణు మంచు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు. మంచు విష్ణు ఈ సినిమాను భారీ ఎత్తున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది. ఈ మూవీలో ప్రభాస్ కూడా ఓ ముఖ్య పాత్రను పోషించబోతున్న విషయం తెలిసిందే. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయి మాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి రచయితలు. ఈ సినిమా షూట్‌కు సంబంధించిన ప్రకటనను మంచు విష్ణు ట్వీట్ చేశారు. తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పను తెరకెక్కించే క్రమంలో తోడ్పడుతున్న ప్రతీ ఒక్కరికీ ఆయన థాంక్స్ చెప్పుకొస్తున్నారు. తాజాగా ఆయన వేసిన ట్వీట్ సారాంశం ఇదే. ‘న్యూజిలాండ్‌లోని అద్భుతమైన లోకేషన్లలో కన్నప్ప షూటింగ్‌ను ప్రారంభిస్తున్నాం. ఆ శివ పార్వతుల ఆశీస్సులతోనే ఏడేళ్ల నా శ్రమ, కల నిజం కాబోతోంది. ఈ సినిమా కోసం గత ఎనిమిది నెలలుగా టీం అంతా కూడా నిద్రలేని రాత్రులు గడిపింది. పండుగలు, పబ్బాలు కూడా మరిచిపోయి పని చేశాం. కనీసం రోజుకు ఐదు గంటల నిద్ర కూడా ఉండేది కాదు. ఎంత కష్టంగా అనిపించినా కూడా ఏ ఒక్కరూ అలిసిపోకుండా శ్రమించారు. కన్నప్ప సినిమాలో ఎంతో మంది సూపర్ స్టార్లు నటించబోతున్నారు. ఆ వివరాలన్నీ త్వరలోనే రివీల్ చేయబోతున్నాం. మేం ఎంత సీక్రెట్‌గా ఉంచుదామని అనుకుంటున్నా కొన్ని లీక్స్ అవుతున్నాయి. కన్నప్ప అనేది కేవలం సినిమా కాదు.. అది మా ప్రాణం, నమ్మకం, ఎంతో మంది కష్టం. మా ప్రయాణం ప్రారంభం అయింది. మనమంతా కలిసి ఓ మ్యాజిక్‌ను క్రియేట్ చేద్దాం. హర హర మహదేవ్’ అంటూ మంచు విష్ణు ట్వీట్ వేశారు.

# సమంత ప్రాజెక్ట్ రష్మిక చేతిలో?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్ గా ఖుషీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎన్నో ఆశలుపెట్టుకున్న ఈ సినిమా బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టింది. బ్లాక్ బస్టర్ అవుతుంది అనుకుంటే, మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీ విడుదల సమయంలోనే ఆమె తన చికిత్స కోసం అమెరికా వెళ్లిపోయింది. ఈ చికిత్స నేపథ్యంలో సమంత చాలా ఆఫర్లు వదులుకుంది. కొన్ని సినిమాలు ముందుగా ఒప్పుకున్నా, వాటిని మళ్లీ చేయను అని దర్శక నిర్మాతలకు చెప్పేసింది. తీసుకున్న అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందనే టాక్. అయితే, ఆమె వదులుకున్న ఓ సినిమా ఇప్పుడు రష్మిక చేతిలోకి వచ్చినట్లు తెలుస్తోంది. చి.ల,సౌ అనే సినిమాతో నటుడు రాహుల్ రవీంద్రన్ తొలిసారి దర్శకుడిగా మారిన విషయం తెలిసిందే. ఈ మూవీ మంచి టాక్ తెచ్చుకుంది, ఈ క్రమంలోనే వెంటనే రెండో సినిమా నాగార్జున తో కలిసి మన్మథుడు 2 చేశాడు. అయితే, అది ఫ్లాప్ అయ్యింది. మూవీ మేకింగ్ పై కూడా చాలా విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన మళ్లీ ఇంకో సినిమా చేయలేదు. అయితే, ఇప్పుడు ఆయన మరోసారి దర్శకుడుగా సత్తా చాటాలని అనుకుంటున్నాడట. ఆ మూవీలో రష్మిక ను హీరోయిన్ గా తీసుకుంటున్నారు. కథ వినగానే రష్మికకు బాగా నచ్చిందట. వెంటనే ఒప్పేసుకుందట. అయితే, రాహుల్ మొదట ఈ కథను సమంతకు వినిపించారట. ఆమె కూడా చేయడానికి అంగీకరించింది. మొదటి నుంచి రాహుల్, ఆయన భార్య చిన్మయితో సమంతకు మంచి స్నేహం ఉండటంతో, ఈ సినిమా ఆమే చేద్దాం అనుకుంది. కానీ, తన అనారోగ్యం దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు నుంచి తప్పకుందట. దీంతో, సమంత ప్లేస్ లోకి ఇప్పుడు రష్మిక వచ్చింది. ఇక, రష్మిక ఈ ప్రాజెక్టు కోసం త్వరలోనే షూటింగ్ మొదలుపెట్టనుందట. ఇదిలా ఉండగా, రష్మిక చేతిలో ఇప్పటికే రెండు పాన్ ఇండియా సినిమాలు ఉన్నాయి. యానిమల్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది, మరో మూవీ పుష్ప2 వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల కానుంది. ఈ రెండు సినిమాలపై రష్మిక చాలా ఎక్కువ ఆశలు పెట్టుకొని ఉండటం విశేషం.



# సందీప్ కిషన్ కొత్త సినిమా గ్రాండ్‌గా లాంచ్

టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ విభిన్న తరహా చిత్రాలలో తనదైన వైవిధ్యాన్ని కనబరుస్తూ తెలుగుతో పాటు తమిళంలోనూ మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ‘ఊరు పేరు భైరవకోన సినిమా’ చేస్తున్న సందీప్ కిషన్ ఆ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం 26 చేయడానికి సైన్ చేశారు. మాయవన్ బ్లాక్ బస్టర్ తర్వాత హీరో సందీప్ కిషన్, దర్శకుడు సివి కుమార్ ఈ చిత్రం కోసం మరోసారి కలిసి పని చేస్తున్నారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో రాంబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మాయవన్ వరల్డ్ నేపథ్యంలో సాగే సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం, మాయవన్‌కి సీక్వెల్ కానుంది. టాప్‌క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో హై బడ్జెట్‌తో రూపొందనున్న ఈ చిత్రం, సూపర్‌విలన్‌తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా వుండబోతుంది . ఈరోజు లాంఛనంగా పూజా కార్యక్రమాలతో సినిమా గ్రాండ్ గా లాంచ్ అయింది. ముహూర్తం షాట్‌కు దామోదర్ ప్రసాద్ క్లాప్ ఇవ్వగా, వెంకట్ బోయనపల్లి కెమెరా స్విచాన్ చేశారు. తొలి షాట్‌కి జెమినీ కిరణ్ దర్శకత్వం వహించారు. నవంబర్‌లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తెలుగు చిత్రసీమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటి. విభిన్న చిత్రాలను అందిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ నిర్మాణ సంస్థ ఇప్పుడొక యూత్ ఫుల్ అండ్ క్రేజీ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్'తో అలరించడానికి వస్తోంది. ఈ చిత్రం పూర్తిగా యువ తారాగణంతో రూపొందింది. హారిక సూర్యదేవర ఈ చిత్రంతో నిర్మాతగా పరిచయం అవుతున్నారు. సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ చిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ వినోదాత్మక చిత్రంలో సంగీత్ శోభన్, నార్నె నితిన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా నిర్మాతలు ఈ సెన్సేషనల్ క్రేజీ ఎంటర్‌టైనర్‌ను అక్టోబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, పాటలు, ఇతర ప్రచార చిత్రాలు ఆకట్టుకొని సినిమాపై ఆసక్తిని పెంచాయి.

# అక్టోబర్ 6న 'మ్యాడ్'



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.